# విశ్వాసుల మధ్య వ్యాజ్యములు

## (Disputes Between Belivers)

## ఉపోద్ఘాతం

నమ్మకస్తులైన క్రైస్తవులు దేవుని నీతికి దాసులైయున్నారు (1 కొరింథీ. 7:22; రోమా 6:19-21). దేవుని నీతిని జరిగించటమే మన అభ్యాసం (1 యోహాను 3:7-10). ప్రతి పరిస్థితిలో మనం న్యాయముగా ఉండలేక పోవచ్చు, కాని మన అభ్యాసం నీతియుక్తముగా మరియు న్యాయ బద్ధముగా ఉండాలని కోరుకొంటాము. ఈ విధంగా మనం మన విశ్వాసానికి విధేయులమై యుంటాం. "దేవుడు నీతిమంతుడైయున్న ప్రకారం" (1 యోహాను 3:7), ఆయన మనల్ని నీతిమంతులుగా లెక్కించడానికి ఇది కూడా ఆధారమైయున్నది.

మన విశ్వాసపు స్థాయి, మన హృదయాలలో ఏముందో దాని కొరకైన ప్రేమను మరియు ఆసక్తిని దృఢపరుస్తుంది (2 కొరింథీ. 8:8; యోహాను 2:16, 17). ఒక ప్రత్యేకమైన విషయం కొరకై మన హృదయాలలో ఉన్న ఆసక్తిస్థాయి "చేయడానికున్న మన చిత్తం"పై మనం ఎంత క్రమశిక్షణను కలిగియున్నామో దృఢపరుస్తుంది. మన శరీరాలతో దేవుని చిత్తాన్ని జరిగించడానికి నేర్చుకోవడమనేది ప్రవర్తనతో నేర్చుకోవడమై యున్నది (2 కొరింథీ. 13:7, 8; మత్తయి 7:24; యాకోబు 2:12, 13). ఇవ్వబడిన పరిస్థితులలో దేవుని చిత్తానికి అవసరమైన వైఖరితో మన శరీరాలతో నెరవేర్చు ప్రవర్తన కూడ మన గుర్తింపును బలపరుస్తుంది. మరో విధముగా చెప్పాలంటే, ఇతరుల పట్ల కనికరముతో ఉన్నట్లయితే, మన కనికరపు ఉద్రేక వైఖరిని బలపరచుకొంటాము (మత్తయి 5:7). యేసుక్రీస్తు ద్వారా దేవుని మూలముగా "క్రీస్తునందు"న్న రాజ్యం అభివృద్ధి చెందబడింది, ఎందుకంటే "మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1 కొరింథీ. 15:58). దయచేసి ఎఫెసీ. 2:11; 2 కొరింథీ. 5:10 చూడండి.

## పాఠం

ఈ పాఠం కొరకైన వాక్య భాగం 1 కొరింథీ. 6:1-11. ఉపోద్ఘాతంలోని చిత్రంతో పాటు ఉన్న లేఖనాలయందు కొరింథీ సంఘ సభ్యులలో అనేక మంది తమ విశ్వాసాన్ని పోగొట్టుకున్నారు. ప్రతిఫలంగా, పాపపు ప్రవర్తన అభివృద్ధి చెందింది. వారు తమ భౌతిక సంగతులను గూర్చిన తేడాలను కుదుర్చుకోవడానికి దేవుని జ్ఞానాన్ని కాకుండా మానవ నిర్మితమైన కోర్టులను ఉపయోగించారు.

దేవుని సంఘము కేవలం ఒక భౌతిక శరీరం పని చేసే విధానంలో మాత్రమే సరిగా పనిచేయుచుండగా, ఒక సభ్యునిలో గాని లేదా అంత కంటే ఎక్కువ మంది సభ్యులలో గాని ఉన్న ఇష్టపూర్వక పాపం యొక్క తీవ్రతను మనం అర్థం చేసుకోగలం. దేవుని సంఘం పనిచేసే తీరును అర్థం చేసుకొనునట్లు సహాయపడటానికి పౌలు మానవ శరీరాన్ని ఒక సాదృశ్యంగా ఉపయోగించాడు (1 కొరింథీ. 12:12-30; రోమా 12:3-8). మానవ శరీరంవలెనె, సంఘం యొక్క ఆరోగ్యం అనేది ప్రతి సభ్యుడు సరిగా పనిచేయడం మరియు సహకరించటంపై ఆధారపడి ఉంటుంది. "ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది" (ఎఫెసీ. 4:16).

ఒక ఇష్టపూర్వక పాపిని సహవాసంలోకి స్వీకరించడం అనేది పులిసిన పిండివలె విశ్వాసులందరినీ కలుషితం చేయటానికి భక్తిహీనతకు ఎలా కారణమవుతుందో మనం గత పాఠాలలో అర్థం చేసుకున్నాం, పులిపిండి కొంచెమైనను ముద్దంతయు అయపులియజేయును (1 కొరింథీ. 5:6). భూమి మీద "దేవుని ఆలయాన్ని" తయారు చేసే సభ్యుల లోపల "ఎదుగుదల యొక్క అన్యోన్యసహవాస స్థాయి"ని మెరుగుపర్చే మరొక పరిస్థితిని మనం ఈ పాఠంలో విచారిద్దాం. ఏ రకమైన శరీరంలోనైనా సరే ఒక అవయవం మరొక దానిని వ్యతిరేకించినప్పుడు, అది నాశనకరమైన పరిస్థితిని సృష్టిస్తుంది. చర్య తీసుకోవాల్సిన అవసరముంటుంది; అయినను, "దేవుని జ్ఞాన" సూత్రాల ఆధారంగా చర్య తీసుకొనబడాలి (యాకోబు 3:17, 18). మన భౌతిక దేహాలలో మనకొక సమస్య వచ్చినప్పుడు మనం రోగాలను నయం చేయగలిగే సూత్రాలను తెలిసిన ఒక వైద్యుని కోసం చూస్తాం. లోక రాజ్యంలోని ప్రజలు భౌతిక హోదాలను గూర్చి మరియు ఇతర విషయాలను గూర్చి అంగీకరించలేనప్పుడు, వారు న్యాయం కోసం ఇహలోక సంబంధమైన కోర్టులకు వెళ్లవచ్చు. క్రైస్తవులమైన మనం ఏదైనా సమస్యను కలిగియున్నప్పుడు లేదా వ్యాజ్యెమున్నప్పుడు "పరిశుద్ధుల యెదుట గాక అనీతిమంతుల యెదుట వ్యాజ్యెమాడుటకు" వెళ్లము (1 కొరింథీ. 6:1).

క్రైస్తవులు సమస్యతో ఉన్నప్పుడు, సభ్యుడు లేక సభ్యులతో కలిసి సమస్యను సరిచేయుటకు మొదట మనం ప్రయత్నిస్తాము. రెండవదిగా, మొదటి ప్రయత్నం విఫలమైతే, విషయాన్ని సమాధానకరంగా సరిపెట్టునట్లు సహాయం చేయడానికి సంఘంలోని కొంత మంది సభ్యుల సహాయం కోసం మనం ఎదురు చూస్తాం. నియమించబడిన పెద్దలతో నడిపించబడుతున్న స్థాయికి ఎదిగిన సంఘమైతే, విషయాన్ని సమాధానకరమైన ముగింపుకు తీసుకురావడంలో సహాయం చేయడానికి వారు మంచి అర్హతగల వ్యక్తులై యుంటారు. "కృపా సమాధానము" అనేది పౌలు పత్రికా రూపంలో అతడు వాడిన మూడో అంశం (1 కొరింథీ. 1:3; 2 కొరింథీ. 1:2).

ఇది గనుక విఫలమైతే మనకు వ్యతిరేకంగా పాపం చేశారని మనం నమ్ముతున్న సహోదరుడ్ని గాని సహోదరిని గాని మనం క్షమించి పరిశుద్ధాత్మ సహవాసంలో మన క్రైస్తవ పరిశుద్ధతలో ముందుకు కొనసాగుతాం (2 కొరింథీ. 13:14; రోమా 8:5-9). మనం క్షమించిన వ్యక్తి మోసగాడు అని సంఘం నిర్ణయిస్తే, ఆ వ్యక్తిని సహవాసంలో నుండి బహిష్కరించుట చేత సభ్యుడ్ని క్రమశిక్షణలో పెట్టటానికి అవకాశమున్నది (1 కొరింథీ. 5:11). ఇది సంఘ బాధ్యతయే గాని -"బోధకుని" భాధ్యత కాదు లేదా ఆ వ్యక్తి ఎవరి పట్ల పాపం చేసాడో అతని లేదా ఆమె బాధ్యత కూడా కాదు.

కాని **ఒకవేళ** మనకనుకూలంగా గాని వ్యాజ్యెము సరిచేయబడకపోతే **ఎలా?** మనం నష్టపోయిన సభ్యులమైయుంటాం. ఉదాహరణకు అవతలివారు మోసగాడు కాదని సంఘం నిర్ణయిస్తే? వ్యతిరేకించేవారు తమ తీర్పులో వారు సరైనవారేనని మనం తప్పు చేసినవారమని వారు నమ్ముతారు. ఆ తర్వాత మనం చేయాల్సింది ఏమిటి? అవతలి వ్యక్తి మోసగాడో లేక తీర్పులో తప్పుజరిగిందనేది మనకు అనవసరం. మనం వారిని క్షమించి మన జీవితాలలో ముందుకు సాగుతాం.

కొరింథీ సంఘంలోని కొంత మంది సభ్యులు "మనుష్య జ్ఞాన" ప్రకారం నాలుగవ మెట్టును కలిపియుంటారు. వారు తమ సహోదరులను అవిశ్వాసుల యెదుట లౌకిక న్యాయసభలకు తీసుకెళ్లారు. ప్రభువు తన శరీరమందున్న ఈ రకమైన ప్రవర్తన పట్ల ఆయన కలిగిన దృష్టిని పౌలు ప్రస్తావించాడు:

> *ఒకని మీద ఒకడు వ్యాజ్యెమాడుట మీలో ఇప్పటికే కేవలము లోపము. అంతకంటె అన్యాయము సహించుట మేలు కాదా? దానికంటె మీ సొత్తుల నపహరింపబడనిచ్చుట మేలు కాదా? అయితే మీరే అన్యాయము చేయుచున్నారు, అపహరించుచున్నారు, మీ సహోదరులకే యీలాగు చేయుచున్నారు. 1 కొరింథీ. 6:7, 8.*

న్యాయం కోసం మనం గనుక భక్తిహీనులైన న్యాయాధిపతుల యొద్దకు వెళితే ఏ విధముగా మనం విఫలమైనవారమవుతాం? మనం ఎందుకని అన్యాయాన్ని సహించాలి? మన హోదాను మరియు మన సొత్తును కాపాడుకోవడానికి మనకు హక్కు లేదా? మనకు మనంగా జవాబు చెప్పుకోవాల్సిన ప్రశ్నలు ఇవే. సంఘసభ్యులు సరైనది చేయకపోతున్నప్పటికినీ వారికి ఇంతకుముందే సరైన జవాబులు తెలుసని పౌలు తలంచాడు. అతడు వారికి జవాబులు చెప్పలేదు. అతడు అలంకారిక ప్రశ్నలను వేసాడు. అతడు సంధించిన ప్రశ్నల్ని గూర్చి మనం ఆలోచించాలి. "నాలుగవ మెట్టు" కోసం మన వాక్య భాగంలో ఒక ప్రత్యేకమైన జీవ నియమం అనేది తెలియ జేయబడలేదు. ఈ వాక్య భాగంలో సూచించబడే దానితో పాటుగా లేఖనాలలో మనం చేసిన అభ్యాసం నుండి మనకు తెలిసిన వాటిని ఆధారంగా చేసుకుని మనం మనం స్వంతగా ఊహించాల్సిన అవసరమున్నది. మనం జవాబు చెప్పడానికి కొరింథీ సంఘానికి ఇవ్వబడిన అవే ప్రశ్నల్ని మనం కూడా కలిగియున్నాం. మనం మొదట ఆలోచించి ధ్యానం చేసాక అప్పుడు ఊహిద్దాం.

అన్ని రకాల వ్యాజ్యెములకు మనం అన్వయించగల సూత్రాలను యేసు బోధించాడు. దేవునికి మొదటి సంఘాన్ని కట్టడానికి ముందే ఆయన ఈ సూత్రాలను బోధించాడు:

> *మరియు నీ సహోదరుడు నీ యెడల తప్పిదము చేసినయెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. అతడు వినని యెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిర పరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంట బెట్టుకొని అతని యొద్దకు పొమ్ము. అతడు వారి మాటయు వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము; అతడు సంఘపు మాటయు విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము. మత్తయి 18:15-17.*

"నీ సహోదరుడు నీ యెడల తప్పిదముచేసినయెడల" అనే పరిస్థితిని గూర్చి యేసు ప్రత్యేకంగా మాట్లాడుతున్నాడు. అతడు, ఆమె ఏదో విధంగా నీ పట్ల పాపం చేసారు. సహోదరుడు అను మాట సంఘములో స్త్రీ, పురుషులిరువురికి సమానముగా వాడబడిన మాట. బహుశా అతడు నీ మీద అపనింద వేశాడు. నీవేమి చేయాలి? నీ సహోదరుని యొద్దకు వెళ్లి అతని పాపమేమిటో తెలియజేయడమే, యేసు చెప్పిన సందర్భంలో మొదట చేయాల్సిన పని. ఇది చాలా స్పష్టం. పాపం ఏమిటో తెలియ జేయబడనంత వరకూ అతని లేక ఆమె తరపున స్పష్టమైన మారుమనస్సు గాని పశ్చాత్తాపం గాని ఉండక పోవచ్చును. స్పష్టమైన పాపం గుర్తించబడి పేరుపెట్టబడకపోతే (తెలియజేయబడకపోతే) స్పష్టమైన పశ్చాత్తాపం ఉండదు, అలాగే నిజమైన క్షమాపణయు ఉండదు. యేసు "పనికిమాలిన క్షమాపణ"ను గూర్చి మాట్లాడటం **లేదు**. ఇది దేవుని జ్ఞానంలో ఉండదు.

కొన్ని సార్లు సంఘసభ్యులు దేవుడ్ని "మా పాపాలన్నిటిని క్షమించుము" అని బహిరంగ ప్రార్థనలలో అడగటం వినబడుతుంది, కాని పాపాలేమిటో స్పష్టం చేయబడ లేదు -ఆ విధానములో పాపములను తెలియజేయనట్లయితే, మారుమనస్సునకు తగిన ఫలితం ఉండదు (లూకా 3:8). ఈ రకమైన ప్రార్థనలు చేసే ప్రజలు "పనికి మాలిన క్షమాపణ" అని పిలువబడే దాని కొరకు ఎదురు చూస్తుండ వచ్చును. యేసు స్పష్టమైన వాటిని గూర్చి మాట్లాడుచున్నాడు. పౌలు వ్రాస్తున్న సమయములో ఒక స్పష్టమైన, జరిగిన లేక జరుగుచూఉన్న పరిస్థితిని గూర్చే పౌలు మాట్లాడుతున్నాడు. కొరింథీ సందర్భంలోను మరియు యేసు ఇచ్చిన సాధారణ సూచనలలోను ఈ రెండిటిలోను పాటించాల్సిన పద్ధతులు ఒకేలా ఉన్నాయి. మొదటి మెట్టు "నీవు వెళ్లి అతని తప్పిదాన్ని చూపించు." కొరింథీ సందర్భంలో ఇలా చెప్పవచ్చు, "పరిస్థితిని నీవు చూసింది చూసినట్లుగా ప్రస్తావించు."

రెండవ మెట్టు, అవసరం లేదని నిరీక్షించవచ్చును, మరి కొంతమంది సహోదరులతో నీ సహోదరుని యొద్దకు వెళ్లడమే. మూడవ మెట్టు, అవసరమైతే ఈ విషయాన్ని సంఘానికి తెలియజేయాలి. యేసు తన రక్తంతో దేవుని కోసం కొన్న సంఘం ఇదేనని జ్ఞాపకం చేసుకోండి (అపొ. కార్య. 20:18). ప్రతి నమ్మకస్తుడైన సభ్యునితో పరిశుద్ధాత్మ సహవాసం ద్వారా దేవుడు నివసించు చోటు ఈ దేవుని ఆలయం (సంఘం) (1 కొరింథీ. 3:16). ఇది క్రీస్తు శరీరం (ఎఫెసీ. 1:22, 23). ఇది పరలోకపు యెరూషలేమైన జ్యేష్ఠుల సంఘము (హెబ్రీ. 12:22). ఇది, పౌలు మరియు అపొల్లో వంటి మనుష్యుల చుట్టూ ప్రజలు తిరగడానికి "మనుష్యజ్ఞానం" చేత అందరూ కలిసి బాగు చేసిన శాఖ కాదు (1 కొరింథీ. 1:11, 12; 3:5-7).

మూడవ మెట్టు రెండు సందర్భాల్లోను చివరి మెట్టు. అంటే ఒక వేళ మారు మనస్సును కలిగించడం కోసం మూడో మెట్టు కూడా విఫలమైతే, అప్పుడు ఏమిటి? కొంత మంది క్రైస్తవులు ఆశాభంగంచెందే చోటు ఇదే, అందుకే వారు నాలుగవ మెట్టును కోరుతున్నారు, కాని యేసు గాని పౌలు గాని వారు మాట్లాడుతున్న దానిని గూర్చి ఏ సందర్భంలోను తెలియజెప్పలేదు. కొరింథీ సందర్భంలో, సభ్యులు పోగొట్టుకున్న దానిని తమ స్వంత సొత్తులో కావాలని కోరుకుంటున్నారు. అది ఒకవేళ ఆస్తిలో భాగం కావచ్చు. "మీ సొత్తుల నపహరింపబడ నిచ్చుట మేలు కాదా?" అని పౌలు అలంకారిక ప్రశ్న అడిగింది ఇక్కడే. వారు ఏ విధంగా అప్పటికే పోగొట్టుకున్నారు? వారేమి పోగొట్టుకున్నారు? ఈ ప్రశ్నలు అడుగబడిన సందర్భమును బట్టి మన ఊహ నియంత్రించబడాలి; కాబట్టి, ఈ విషయానికి సంబంధించి పౌలు చెప్పిన సమస్తమును మనం శ్రద్ధగా చూడాలని కోరుతున్నాం.

మనలో కొంత మందికి తాజా వార్తలుగా అనిపించే సమాచారాన్ని పౌలు మనవాక్య భాగంలో తెలియపరుస్తున్నాడు (1 కొరింథీ. 6:2, 3). తీర్పు దినమున సాన్థ్యమును బహుమానముగా పొందుతామని ఎరిగిన సంఘ సభ్యులం మనం, ఆ దినమున లోకానికి మరియు దేవదూతలకు తీర్పుతీర్చే వారముగా కనిపిస్తామా? సంఘానికి వేయబడిన అలంకారిక ప్రశ్నలు కొరింథీయులకు స్పష్టంగా తెలుసు. బహుశా అవి రెండు మనకు "వార్తా పత్రికలు" అవుతాయి.

మన ప్రశ్నల జాబితాకు సంబంధించి మనం ఈ ప్రకటనలను ఏం చేయగలం? లోకంలో క్రైస్తవులు బహుచక్కగా సమాచారం పొందిన ప్రజలని సూచించవచ్చు. మనం ఇక్కడ ఎందుకున్నాం మరియు దీనికి సంబంధించి దేవుడు మనల్ని ఎలా కలిపి ఉంచాడు అనే విషయాలను గూర్చి క్రైస్తవులకు బాగా తెలుసని అవి సూచిస్తున్నాయి. జీవ నియమాన్ని గూర్చి మనకు తెలుసు. విషయానికి సంబంధించిన చట్టాన్ని లేక నియమాన్ని అర్థం చేసుకున్న వ్యక్తుల చేత తీర్పులు తీర్చబడతాయి. విశ్వమంతటి కోసం ఒక క్రమంలో దేవుడు ఉంచిన ప్రకృతి నియమాలను గూర్చి శాస్త్రవేత్తలు తీర్పులు చెబుతారు. ఒక రాజ్యము చేత దానిలో నివసించే పౌరుల కోసం స్థాపించబడే నియమాలు లేదా చట్టాలు ఒక న్యాయాధిపతికి తప్పకుండా తెలిసుండాలి. క్రొత్త నిబంధనలోని నియమాలను దైవత్వం కాకుండా ఇంకెవరు చక్కగా అర్థం చేసు కుంటారు? అది క్రైస్తవులే, అనేది సరైనది. దేవుని రాజ్యమందలి జీవ నియమాలకు సంబంధించిన పరిస్థితులకు తీర్పు తీర్చడానికి మనం మరింత చక్కగా సమాచారం పొందినప్పుడు -క్రైస్తవులమైన మనం ఇతర సభ్యులను కోర్టుకు ఎందుకు తీసుకెళ్లాలి (1 కొరింథీ. 4:20)? మనం బహు యోగ్యులం కాబట్టి మన స్వంత వ్యాజ్యెములను మనమే తప్పక సరిచేసుకోవాలి.

"దేవుని మర్మమైయున్న జ్ఞానానికి" మనం చేరుకునే అవకాశమున్నది. యేసు వచ్చి పరలోకం వెళ్లకముందు దేవుడు ఎన్నడూ ఇవ్వని ఒక నిబంధన మనకు దేవుని నుండి కలిగింది. 2వ భాగం, ఒకటవ పాఠాన్ని చూడండి. "తీర్పులు తీర్చడానికి" మనకున్న సామర్థ్యానికి మించి భూమి మీద నున్న ఏ కోర్టు అయినా ఎలా సరిపోతుంది? సంఘంలో తక్కువ అర్హతగల వ్యక్తి కూడా కోర్టులో న్యాయాధిపతి కంటే చక్కని జ్ఞానంతో ఉన్న వాడని పౌలు తలంచాడు. జీవ నియమంతో న్యాయాధిపతి యొక్క అర్హత ఏం చేస్తుంది? సంఘసభ్యులుగా మన స్వంత ఆత్మీయ కుటుంబాన్ని కోర్టుకు తీసుకెళుతున్నప్పుడు "దేవుని జ్ఞానానికి" మనం చేరుకునే అవకాశమున్నదనే సంగతిని విస్మరిస్తున్నాం. ఇలా చేయటం సాతాను ప్రజలు యేసు ప్రజల కంటే జ్ఞానులని లోకానికి చెప్పటమైయున్నది. ఇది వాస్తవానికి చాలా తీవ్రమైన నష్టం. ఇది మనం కోర్టులో గెలవగలిగే వాటన్నిటి కంటే ఎక్కువైన నష్టం.

కొరింథీయులు అతిశయించడానికి ప్రోత్సహించబడ్డారు, కాని కేవలం ప్రభువు నందు మాత్రమే (1 కొరింథీ. 1:31). "క్రీస్తునందు"మానవ జాతి అంతటికి పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదము లభ్యమవుతుందను వాస్తవములో, మన విశ్వాసం వృద్ధియైన తరువాత, మనం ఈ విషయాన్ని ఒప్పుకుంటాం. ఈ ఆశీర్వాదములయందలి విశ్వాసం ప్రభువునందు మన ఆత్మీయ మానసిక ఆరోగ్య పరిస్థితిని ఉత్పత్తి చేస్తుందని మనం అర్థం చేసుకొన్నాము. క్రీస్తు శరీర క్షేమాభివృద్ధి అనేది సంధించబడిన ప్రశ్నలను గూర్చి మన ఊహను రూపొందించుటలో ఒక బలమైన పాత్రను తప్పక పోషించాలి. "ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు" (1 కొరింథీ. 8:12) అని పౌలు వ్రాసాడు. ఒక ఆరోగ్యకరమైన సంఘంగా పనిచేసేలా మానవుల చేత ఉన్నతమైన జీవపు స్థాయిలో నిర్వహించ బడే వ్యవస్థ ఏదీ భూమి మీద లేదు. శరీర దృక్పథం దాని మూలాలను విశ్వాసమందును మరియు ప్రేమ యందును కలిగియుంది. క్రైస్తవులు "సమాధానమను బంధము

చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై"యున్నారు. "శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కటే," (ఎఫెసీ. 4:3, 4). ఏదైనా కారణాన్ని బట్టి సభ్యులు "క్రీస్తు శరీర" అవయవాలను (సభ్యులను) కోర్టుకు తీసుకెళ్లినప్పుడు శరీరం ఐక్యతను పోగొట్టు కొంటుంది. దేవుని చిత్తం తప్పిపోతుంది. దేవుని చిత్తమే, యేసు జరిగించు పని. కాబట్టి, ఆయన చివరి ప్రార్థనలోని విన్నపం పోగొట్టబడుతుంది (యోహాను 17:20, 21). ఎంత వరకు పోగొట్టుకొని దేవుని కొరకు యేసు కట్టిన సంఘంగా ఉండగలదు?

లోకంలోను అలాగే క్రీస్తునందును ప్రతి వ్యక్తి ఆత్మకు, పౌలు తరచుగా తెలిపిన ఒక సంగతి ప్రాముఖ్యమైనది. తన తండ్రి భార్యను ఉంచుకున్న మనిషి ఆత్మ కొరకు అతడు మరింత శ్రద్ధను చూపించాడు (1 కొరింథీ. 5:5). కొరింథులో లోకమునందున్న ప్రజలనేకమంది నశించిపోయియుండవచ్చు, ఎందుకంటే సభ్యులు తమ గొడవలకు కారణమవుతున్న విషయాల పట్ల చూపించిన శ్రద్ధ కంటే తక్కువ శ్రద్ధను ఒకరినొకరి ఆత్మ యొక్క క్షేమాభివృద్ధి నిమిత్తం చూపించారు.

సంఘంలో ఒక గొడవను సరిచేయడానికి గనుక మూడవ మెట్టు పనిచేయక పోతే అలాంటి పరిస్థితిలో, కొన్ని సార్లు సభ్యులు శత్రువులుగా మారతారు. ఇలాంటి పరిస్థితిలో "పరిష్కారం తమ యొద్దనే" ఉందని ఇరువర్గాల వారు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వ్యాజ్యెమును మనం సరిచేయలేకపోయిన కారణం చేత మనం ఏదో పోగొట్టుకొనిన వారమైయుండచ్చును. అయినప్పటికి, రెండవ మెట్టు ప్రకారం ఇతర సహోదరుల్ని మనతో పాటుగా తీసుకెళ్లాము, అయినా వ్యాజ్యెము అలానే ఉంది. తర్వాత విషయం ఏమిటంటే మరొక సభ్యునితో మనం కలిగిన వ్యాజ్యెమును పరిష్కరించడానికి పనిచేయాల్సింది సంఘమే. వారు కూడా విఫలమైతే మరియు మన సహోదరుడు మాట వినకపోతే, ఇప్పుడు పరిష్కారం మన దగ్గరే ఉంది.

మనకు మనంగా తప్పకుండా ఒక నిర్ణయాన్ని తీసుకోవాలి. వాస్తవానికి అతడు లేక ఆమె మనకు శత్రువుగా మారియుండవచ్చు. యేసు గాని పౌలు గాని వారు తెలియజేసిన మూడు మెట్ల సందర్భంలో, సరిచేయడానికి నాటుగవ మెట్టును గూర్చి ఎక్కడా చెప్పలేదు కాబట్టి, మనమే ఒక వ్యక్తిగత నిర్ణయం తీసుకోవాలి. మనం సంఘంలో మన శత్రువుతో పాటు జీవించుటకు ప్రయత్నించ వచ్చును. దీనికి చాలా సమయం మరియు శక్తి కావాలి. ఇది మన కదిలే శక్తిని బలహీనపరుస్తుంది. కదులుట కొరకైన మన శక్తి, మన ప్రవర్తన బలముపై ఆదారపడి ఉంది. కాబట్టి మనం ఇప్పుడు మన సొంత ప్రవర్తనా శక్తితో వ్యవహరిస్తున్నాము. "మనమేమి చేయాలి?"

మనం అతని యొద్దకు గాని లేదా ఆమె యొద్దకు గాని వెళ్లి నీవు నా పట్ల పాపం చేసావని నముతున్నాను అని చెప్పగలగాలి. నీవు పశ్చాత్తాపబడాలని నేను అడిగాను. నీవు అలా చేయడానికి ఇష్టపడలేదు గనుక నేను నిన్ను క్షమిస్తున్నాను (మత్తయి 5:43; 6:14, 15). నాకు నీవేమీ ప్రమాణం చేయక్కరలేదు; ఈ విషయాన్ని ఆలోచించుటకు దేవుడు నిన్ను దీవించును గాక. నీ మనస్సాక్షి మారుమనస్సు పొందాలని చెబితే, మారుమనస్సు పొందు. మనం విభేదాలను ఈ విధానములో సంధించినప్పుడు, ఇక మీదట ఆ విషయమే గాని లేదా సామర్థ్యముగల ఆ శత్రువే గాని మన జీవితాలపై ఏ విధమైన నియంత్రణను కలిగియుండరు. ఈ పరిస్థితికి మనం సమయం శక్తి కేటాయించాల్సిన అవసరం లేదు. ఈ శక్తిని, సమయాన్ని ఇతర వత్తిడి కలిగించే విషయాలపై పెట్టవచ్చును. చివరికి విడుదల! ఇది మన శత్రువు ఏమైనప్పటికి, అతనిని ప్రేమించాలని కోరుతుంది (1 కొరింథీ 13:4-8). మరియు దేవుని జీవనియమములో ఇది ప్రయోగాత్మక విశ్వాసాన్ని కోరుతుంది. నేను వ్రాసిన "కొండమీద ప్రసంగము" అనే పుస్తకంలో 3వ భాగం, ఐదవ పాఠాన్ని చూడండి.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మీరు అనుదినం జీవించే మానసిక వాతావరణాన్ని గూర్చి ఆలోచించండి. మంచి కోసం గాని చెడు కోసం గాని ప్రభావితం చేసే దానిని పేర్కొనండి.
2. "క్రీస్తునందు"న్న ఆరోగ్యకరమైన మానసిక వాతావరణాన్ని దేవుడు యేసుక్రీస్తు ద్వారా ఎందుకు స్థాపించాడు?
3. దైవిక వ్యక్తులు, ఇతర పరిశుద్ధులు, ఒక నమ్మకమైన క్రైస్తవునికి వాగ్దానంచేయబడిన స్వాస్థ్యం మరియు సిలువనాధారం చేసుకున్న కృపలకు సంబంధించి వారు చార్టులో సూచించబడినట్లుగా కొరింథీ క్రైస్తవులలో చాలా మంది తమ విశ్వాసాన్ని పోగొట్టు కున్నారని మనం ఎందుకని ముగించవచ్చును?
4. గత పాఠంలో ఉన్న లైంగిక దుర్నీతి సమస్యకు మరియు ఈ పాఠంలో ఉన్న సమస్యకు మధ్య తేడాను వివరించండి.
5. దేవుని జ్ఞానం ప్రకారం పనిజేసే దేవుని సంఘమును వివరించండి.
6. సాంఘిక గుంపులలో సమస్యలు తలెత్తినప్పుడు, గుంపుగా పరిష్కరించుటలో తప్పిపోయినప్పుడు సహాయాన్ని ఎంచుకోవటానికి ప్రామాణికమైన నియమం ఏమిటి?
7. పై నున్న ప్రశ్నకి మీరిచ్చిన జవాబును ఆధారం చేసుకుని, క్రైస్తవుల మధ్యలో గల వ్యాజ్యెమును సరిచేయు నిమిత్తం ఒక లౌకికపరమైన కోర్టును ఎందుకు తప్పించాలి?
8. ఈ పాఠంలో యేసు మరియు పౌలు తెలియజెప్పిన మూడు మెట్ల క్రమం ఏమిటి?

9. కొరింథీ సంఘ సమస్యను పరిష్కరించటానికి ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో ఒక దైవిక సూత్రాన్ని తెలియజేయడానికి బదులు, పౌలు ఒక అలంకారిక ప్రశ్నను అడిగాడు. అతడు సభ్యులను గూర్చి ఏం తెలుసని సూచించాడు?
10. మనం న్యాయమైన క్షమాపణ కోసం ఎదురు చూసే సందర్భంలో క్రైస్తవులు పాపాన్ని గూర్చి ఎంత స్పష్టంగా ఉండాలి?
11. తీర్పు తర్వాత క్రైస్తవ చర్యను గూర్చి మన బైబిలు అభ్యాసమందు గ్రహీతలకు తెలిసింది మనకు తెలిఇయక పోవటం వలన సాధారణంగా మనం ప్రక్కనపెట్టే రెండు అలంకారిక ప్రశ్నలను పేర్కొనండి.
12. సంఘంలో తమ స్వంత గొడవలను తీర్చుకోవడానికి క్రైస్తవులు శ్రేష్టులు, ఎందుకని?
13. క్రైస్తవులుగా మనం మన సహోదరులను గాని సహోదరీలను గాని భక్తిహీనులైన న్యాయాధిపతుల ముందుకు తీసుకెళ్లినప్పుడు పోగొట్టబడేది ఏమిటి?
14. ఒక వేళ యేసు బోధించిన మూడు మెట్లు వ్యాజ్యెమును సరిచేయడానికి విఫలమైతే క్రైస్తవుడు తర్వాత జరిగించాల్సిన పని ఏమిటి?